

సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 2 నవంబరు 2025 పేజీలు 8


# నష్టం లెక్క తేలాలే..

## - ప్రతి రైతుకు పరిహారం అందాలే
## - రాష్ట్ర సర్కారుకు ఎంపీ డీకే అరుణ అల్టిమేటం



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** బాధిత రైతులందరికి అండగా ఉంటామని ఎంపీ డీకే అరుణ భరోసా శనివారం నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డికె.అరుణ పర్యటించారు. మల్లేపల్లి మండలం దోనియాల గ్రామంలో మోంథా తుఫాన్ దాటికి నష్టపోయిన వరి పంటను పంటలను స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఎంపీ డికె అరుణ పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పంటనష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర సర్కార్ వెంటనే జిల్లా అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపి, జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయాలి అన్నారుపకడ్బందిగా క్షేత్ర స్థాయికి వెళ్లి నష్టపోయిన ప్రతి గుంట వివరాలు సేకరించాలి, రైతుల వివరాలు నమోదు చేయాలన్నారు. వర్షాలతో పంట నష్ట వివరాలను వెంటనే అంచనా వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి, బాధిత రైతులను ఆదుకోవాలన్నారు. నష్టపోయిన ప్రతి గింజకు పరిహారం ఇవ్వాలన్నారు. ఉమ్మడి జిల్లాలో 2లక్షల ఎకరాలలో వారి పంట, 70వేల ఎకరాల్లో పత్తి పంటలు నష్టపోయాయి. వందల మంది రైతుల కష్టం కళ్ళముందే నేల పాలైంది. ఒక్క గింజ కూడా చేతికొచ్చే పరుస్థితి లేదు. ఎకరాల కొద్దీ పంట (వారి పొలాల్లో రాళ్ళు, ఇసుక, సౌడు మేత వేసింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం మాటలకే సరిపోతుంది అన్నారు. 500 బోనస్ అన్నారుఇచ్చారా..? ఇప్పటి వరకు ఇవ్వలేదు అన్నారు. రైతుల కష్టానికి, పంట నష్టానికి అంతా కాంగ్రెస్ వైఫల్యమే కారణం అన్నారు.వేసిన ప్రతి పంటకు ఫేసల్ భీమా యోజన కింద నమోదు చేయిస్తే,ఇప్పుడిలా రైతులు నష్ట పోయేవారు కాదు అన్నారు.గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఫేస్ భీమా ఇక్కడ రానివ్వలేదు, ఇవుడు ఈ కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తోంది అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫేసల్ భీమా యోజన కింద పంటలు నమోదు చేసి ఉంటే ఇప్పుడు ఇనస్సూరెన్స్ వచ్చేది కదా అన్నారు.

# అభివృద్ధికి పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లాలో వ్యవసాయ అను బంధాల రంగాల అభివృద్ధికి పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్‌తో కలిసి పీఎంధన్ ధాన్యకృషి యోజనపథకం అమలు పై వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, హార్టికల్చర్, మత్స్య శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఆయా రంగాల ఉత్పాదకతలను పెంచేలా అన్ని పారామిటర్స్ కూడిన డాక్యుమెంటేషన్ కు అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఆ పథకం అమలు కోసం మన జిల్లాకు కేంద్రం నుంచి ఓ ప్రత్యేక (ఐఏఎస్)అధికారి వస్తున్నారని, అందరూ తమ తమ శాఖల పూర్తి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, అధికారులు సాయిబాబా,జాన్ సుధాకర్, రహమాన్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు



**దరూర్ సూర్య న్యూస్:** మండలపరిధిలోని జీరబండ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు, సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులు రాసిన ఎస్ఏ 1 పేపర్లను పరిశీలించి మార్కులను విద్యార్థులకు తెలిపి ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలని, మధ్యాహ్నం భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా నాణ్యతతో ఉండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చేయాలని స్కావెంజర్లకు తెలియజేయడమైనది. మన్నపురం ప్రాథమికోన్నత పాఠశాలను కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రతాపరెడ్డి సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. అలాగే ఉపాధ్యాయ పాఠంశ బోధనను కూడా పరిశీలించడం జరిగింది. విద్యార్థులు రాసిన ఎస్ఏ 1 పేపర్లను పరిశీలించి మార్కులను విద్యార్థులకు తెలిపి ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. విద్యార్థులం దరూ పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలని, మధ్యాహ్నం భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యత తో వండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. పాఠశాలలోనిఉపాధ్యాయులు ప్రతిరోజు ఉపాధ్యాయ డైరీలను వ్రాయాలని, అలాగే పాఠశాలలో ఆబ్సెంట్ అయిన విద్యార్థుల వివరాలను తీసుకొని వారి తల్లిదండ్రులకు తెలిపి విద్యార్థులను బడికి వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఎఫ్ఆర్ఎస్ మరియు అపార్ 100 శాతం కంప్లీట్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చేయాలని స్కావెంజర్లకు తెలియజేయడమైనది. ఈ సందర్శనలో సిఆర్పి నరసింహులు కూడా పాల్గొన్నారు.

# శ్రీనివాస ట్రేడర్స్ ప్రారంభించిన ఎమ్మెల్సీ చల్లా ఎమ్మెల్యే



**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, అయిజ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస ట్రేడర్స్ (సిమెంటు %ఒ% స్టీల్) ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మరియు ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు పచ్చర్ల శ్రీనివాసులు ఆహ్వానం మేరకు, గెస్ట్ హౌస్ వెనుక ఏర్పాటు చేసిన ఈ నూతన వ్యాపార సంస్థను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు రిబ్బన్ కటింగ్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, శ్రీనివాస ట్రేడర్స్ యజమాని పచ్చర్ల శ్రీనివాసులు ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి ని, ఎమ్మెల్యే శ్రీ విజయుడును శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అయిజ మండల మరియు అయిజ మునిసిపాలిటీకి చెందిన బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నూతన వ్యాపార సంస్థ పట్టణ ప్రజలకు, బిల్డర్లకు నాణ్యమైన సిమెంట్, స్టీల్ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువస్తుందని నాయకులు ఆకాంక్షించారు.

# మన పంతం - టీబి అంతం

## - క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలి
## - డిఎంహెచ్ఓ డాక్టర్ కె. రవికుమార్



**నాగర్‌కర్నూల్,ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి లక్షణాలు, చికిత్స మరియు నివారణ గురించి అవగాహన కలిగి ఉండాలని మన పంతం – టీబి అంతం అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు పెద్దముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వనపట్ల గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ కె రవికుమార్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి అనుమానితులందరినీ పరీక్షించి, క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి పూర్తి స్థాయి చికిత్స అందించడం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించగలమని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో శిబిరాలు నిర్వహించినప్పుడు క్షయ అనుమానితులందరినీ శిబిరాలకు తరలించాలని ఆయన సూచించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక బృందాలు సహకారం అందించాలని, ముఖ్యంగా ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు క్షయ వ్యాధిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. గ్రామాల్లో జరుగుతున్న శిబిరాల ద్వారా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు వనపట్ల మరియు చందుబట్ల గ్రామాల్లో శిబిరాలు నిర్వహించగా, వనపట్ల గ్రామంలో 107 మందికి ఎక్స్ రే పరీక్షలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత స్వచ్ఛంద సంస్థ డాక్టర్ పవన్ కళ్యాణ్, సి.హెచ్.ఓ శ్రీను, ఎం.పి.హెచ్.ఇ.ఓ ఫసియుద్దీన్, టీబీ సూపర్వైజర్ శ్రీనివాసులు, ఎక్స్ రే టెక్నీషియన్ సత్యనారాయణ, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కురుమూర్తి వాస గోవిందా గోవిందా





**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం దేవస్థానము బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి శ్రీ కురుమూర్తిస్వామి జాతర వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు కార్తీకమాసము కార్తీక మాసము శనివారము పురస్కరించుకొని ఉదయము అర్చకులు ఆలయాన్ని శుద్ధిచేసిన అనంతరం స్వామి వారి దర్శనం భక్తులకు కల్పించారు బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులు మెట్లపై కొబ్బరికాయలు కొట్టి గోవింద నామస్మరణము చేస్తూ స్వామి వారి చెంతకు చేరి తమ తమ ముక్కులను తీర్చుకున్నారు కొందరు భక్తులు స్వామివారికి దాసంగాలు నైవేద్యం సమర్పించారు శ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల మండపం లక్ష్మీదేవి ఆలయంలో పాదుకలు ఆంజనేయస్వామి చెన్న కేశవ స్వామి ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు.

## పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు ఇవ్వాలి : సిపిఐ



**గోపాలపేట సూర్య :** తుఫాను వర్షానికి జిల్లాలో దెబ్బతిన్న వరి పత్తి తదితర పంటల కు ఎకరానికి 50 వేల రూపాయలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి జే రమేష్ డిమాండ్ చేశారు గోపాలపేట మండలం తాడిపర్తి పొలికేపాడు గోపాలపేట నర్సింగయపల్లి గ్రామాల్లోని వరి పంటలను పరిశీలించారు వరి పంట నేలకు ఒరిగి నీళ్లలో పడ్డాయని చేతికొచ్చిన దశలో వడ్లు మొలకెత్తి పాడయ్యే పరిస్థితి ఉందని రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలు పెట్టుబడి అవుతుందని కాబట్టి ఎకరానికి50 వేల రూపాయలు నష్టపరిహారం అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గోపాలపేట మండల కార్యదర్శి మంకలి శాంతన్న రైతులు ఉన్నారు.

## నూతన ఏవోగా బాధ్యతలు స్వీకరించిన : బాలాజీ ప్రసాద్



**దామరగిద్ద సూర్య న్యూస్ :** దామరగిద్ద మండల వ్యవసాయ అధికారిగా బాలాజీ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఏఓ మణి చందర్ బదిలీ పై వెల్లడంతో ఖాళీ అయన స్థానంలో మండల ఏఓ గా బాలాజీ ప్రసాద్ విదుల్లో చేరారు. కాగా శనివారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ డీలర్స్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డీలర్లు మహేష్, శ్రీనివాస్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో పూజలు



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశీల నక్షత్రం మల్దకల్ శ్రీ స్వయంభు మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఉదయం స్వామి వారి పుష్కరిణి నీటితో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజ అలంకరణ నివేదన మహా మంగళహారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు రాయచూరు పట్టణానికి చెందిన కిందిపప్పు శ్రీనివాస్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అన్నదాన సత్రంలో పూజలు నిర్వహించి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీ దొడ్డి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి శ్రీనివాసులు



**కేటీ దొడ్డి సూర్య న్యూస్:** మండల నూతన ఎస్సైగా శనివారం పి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ.. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# పులిమామిడిలో బాలల పరిరక్షణపై అవగాహన



**ఊట్కూర్ సూర్యన్యూస్:** ఊట్కూర్ మండలంలోని పులిమామిడి గ్రామంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ సంఘం సమావేశం శనివారం పంచాయతీ కార్యదర్శి రవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా బాలల సంక్షేమ అధికారి తిరుపతయ్య, ఓమిఫ్ జిల్లా సమన్వయకర్త నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్యవివాహాలు పూర్తిగా చట్టవిరుద్ధమని, వివాహానికి కనీస వయసు 18 సంవత్సరాలు దాటిన తర్వాతే జరగాలని స్పష్టం చేశారు. తక్కువ వయసులో వివాహం జరిపితే లేదా అలాంటి వివాహంలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. పిల్లలపై అఘాయిత్యాలు, బాల కార్మికత్వం, జోగినీ ప్రథా వంటి సామాజిక చెడులను నివారించాల్సిన బాధ్యత గ్రామస్థాయి బాలల పరిరక్షణ సంఘానిదేనని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల సమస్యలను శ్రద్ధగా విని, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ బాలల పరిరక్షణ సంఘంలో అధ్యక్షుడిగా ప్రత్యేక అధికారి, నిర్వాహకునిగా గ్రామ కార్యదర్శి ఉంటారని, సభ్యులుగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, ఆశా కార్యకర్త, మహిళా సంఘ సభ్యురాలు, యువజన సంఘ ప్రతినిధి, తల్లిదండ్రుల ప్రతినిధి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, బాల-బాలికల ప్రతినిధులు ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మత పెద్దలు, తల్లిదండ్రులు, ఓమిఫ్ ప్రతినిధి నర్సుములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ

## - నాణ్యమైన భోజనాన్ని అందించాలి భోజన రికార్డులను పరిశీలించిన ఎమ్మార్వో నరేందర్



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్ ఆదేశానుసారం తనిఖీ చేసిన ఎమ్మార్వో నరేందర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. భోజనానికి సంబంధించినటువంటి పలు రికార్డులను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని హాస్టల్ వార్డెన్ నర్సింలకు తెలియజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించడంతోపాటు బియ్యం నాణ్యత వంట విధానం కిచెన్ శుభ్రత తాగునీటి సదుపాయంలో సక్రమంగా నిర్వహించాలన్నారు వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలన్నారు భోజనములో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలే అని అన్నారు. భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యతతో వండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఆహార నాణ్యత పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే పిల్లల విద్యా సామర్థ్యాలను వారిని చదివించడం ద్వారా తెలుసుకున్నారు దేశ భవిష్యత్తు పిల్లలపైనే ఆధారపడి ఉంటుందని వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల బోధన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధించాలన్నారు. విద్యతో పాటు పిల్లలకు నైతిక విలువలను సామాజిక అవగాహన మరియు ఆత్మవిశ్వాసం పొందించాలన్నారు.

# కురుమయ్యను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్





**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** జిల్లాస్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు కొండపై గల ముఖద్వారం వద్దకు రాగానే ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు చెన్నకేశవ స్వామి ద్వార పాలకుడు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు కొండ దిగువన అన్ని శాఖల సమన్వయ హాలు వద్ద తహసిల్దార్ ఎల్లన్నతో కలిసి బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించారు ఓటర్ జాబితాలో ఫ్యామిలీ ట్రీ పై అవగాహన కల్పించారు జాతరలో పరిశుభ్రతపై ప్రత్యేకదృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్ రెడ్డి ఆర్ఐ తిరుపతయ్య అమీర్ తదితరులు ఉన్నారు.

# ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు



**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపియస్ ఆదేశాల మేరకు ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా మక్తల్ బస్టాండ్ లో ప్రజల ఆస్తిరక్షణ దొంగతనాల నివారణ లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని మక్తల్ పోలీసులు మహేష్ తెలిపారు. శనివారం మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు మహేష్, శ్రీహరిలు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన



**కోడేరు, సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ, సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల ఆదేశాల మేరకు శనివారం తుర్కదిన్నె గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల సాంస్కృతిక సారథి బృందం ఆటపాట ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి వడబోసిన నీటినే త్రాగాలని వారు ప్రజలను ఆటపాటలతో చైతన్యవంతం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వారు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం టీంలీడర్ సువర్ణ, శివలింగం, శ్రీనివాసులు, డి కృష్ణయ్య, వెద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పి శ్రీనివాసులు, ఏఎన్ఎంలు మరియు ఆశలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సభ దరఖాస్తుల పునఃపరిశీలన వేగవంతం

**- తాసిల్దార్ శ్రీనివాసులు - ఆదిరాలలో 10 దరఖాస్తుల పరిశీలన**



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సభల్లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను గ్రామస్థాయిలో మళ్లీ పరిశీలించే కార్యక్రమం ప్రారంభమైంది. అధికారులు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రతీ గ్రామంలో ప్రజల వినతులను మరోసారి పరిశీలిస్తూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నారు. పెద్దకొత్తపల్లి మండలం తాసిల్దార్ శ్రీనివాసులు, మండల అధికారులతో కలిసి ఆదిరాల గ్రామానికి చేరుకొని మొత్తం 10 దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతిదరఖాస్తుదారుని వివరాలు సేకరించి, సమస్యల స్వరూపం, పరిష్కారం కోసం అవసరమైన పత్రాలు, ఆధారాలు పరిశీలించారు. దరఖాస్తుదారుల ఫోన్ నంబర్లను సేకరించి, రెవెన్యూ శాఖ సంబంధిత సిబ్బందితో తక్షణ సమాచారాన్ని పంచుకునే విధంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. దీనివల్ల ఫాలోఅప్ చర్యలు వేగంగా కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు. రెవెన్యూ సమావేశాల ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతీ దరఖాస్తుపై నిశితంగా పరిశీలన జరుగుతోందని సంబంధిత అధికారులు వెల్లడించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

## నడింపల్లి గ్రామంలో తుఫాను పంట నష్టం పరిశీలన



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామంలో తుఫాను కారణంగా పంటలు భారీగా నష్టం చవిచూసిన నేపథ్యంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొక్తల రేనయ్య, జిల్లా కార్యదర్శి వరి కుప్పల ఆంజనేయులు హాజరై, తుఫాను కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ, తుఫాను తరువాత మూడు రోజులు గడిచినా, అధికారులు ఇప్పటికీ పంటల మరియు ఇతర జంతువుల నష్టాన్ని అంచనా వేయడంలో విఫలమయ్యారని, ఈ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పంట నష్టపరిహారం పొందాల్సిన రైతులు తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం అమలు చేయకపోవడం వల్ల అర్హత పొందలేకపోతున్నారని, ఇది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ యొక్క చేతగానితనానికి నిదర్శనం అని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తుఫాను నష్టాన్ని పరిశీలించి, పంట నష్టాన్ని ప్రభుత్వం భరించాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్చార్జి అఖిల్ రెడ్డి,బీజేవైఎం జిల్లా నాయకుడు బాలకృష్ణ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు కాశి గౌడ్, బిజెపి నాయకులు దేవేందర్ రెడ్డి, సతీష్,కాశీ ముదిరాజ్, ఆంజనేయులు యాదవ్, పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషితో రాష్ట్రవ్యాప్తంగా పరిష్కారమైన సమస్య

**- పత్తి కొనుగోలు కేంద్రాల్లో పరిష్కారమైన 'సరిహద్దు' సమస్య**
**- బాలానగర్ రైతుల కోసం అనిరుధ్ రెడ్డి చేసిన కృషి**
**- సరిహద్దు జిల్లాలను మ్యాపింగ్ చేసిన సీసీఐ అధికారులు**
**- వేలాది మంది పత్తి రైతులకు లభించిన ఊరట**
**- అనిరుధ్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్తున్న పత్తి రైతులు**



**జడ్చర్ల సూర్య న్యూస్:** ఏ నియోజకవర్గానికి చెందిన పత్తి రైతులు ఆ నియోజకవర్గంలోనే తాము పండించిన పత్తిని అమ్ముకోవాలన్న సరిహద్దు సమస్యతో సతమతమౌతున్న పత్తి రైతుల సమస్య జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చొరవతో పరిష్కారమైయింది. అనిరుధ్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలోని రైతుల సమస్య పరిష్కారానికి చేసిన కృషి కారణంగా ఒక్క జడ్చర్ల నియోజకవర్గంలోని పత్తి రైతులే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇదే సమస్యను ఎదుర్కొంటున్న వేలాది మంది పత్తి రైతులకు కూడా ఊరట లభించింది. ఈ ఉదంతం వివరాల్లోకి వెళ్తే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకూ ఆయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రైతులు మాత్రమే పత్తి పంటను అమ్ముకొనే అవకాశం ఉండేది. ఈ కారణంగా ఒక నియోజకవర్గం పరిధిలో ఉండే కొనుగోలు కేంద్రంలో మరో నియోజకవర్గానికి చెందిన రైతులు పత్తిని అమ్ముకొనే అవకాశం ఉండేది కాదు. జిల్లాలు, నియోజకవర్గాలు వేరైనప్పటికీ భౌగోళికంగా సమీపాన ఉన్న ప్రాంతాలైనా రైతులు అక్కడికి వెళ్లి పత్తిని అమ్ముకొనే వీలు లేకపోవడంతో దూరాభారమైనప్పటికీ పత్తి రైతులు తమ నియోజకవర్గం పరిధిలోని పత్తి కొనుగోలు కేంద్రానికే వెళ్లి విక్రయించేవారు. ఉదాహరణకు చెప్పాలంటే బాలానగర్ ప్రాంతం రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ నియోజకవర్గానికి కేవలం 5 కి.మీల దూరంలోనే ఉండగా, జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన బాలానగర్ రైతులు తెచ్చిన పత్తిని షాద్ నగర్ లో కొనుగోలు చేసేవారు కాదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆ రైతులు దాదాపు 30 కి.మీ.ల దూరంలోని జడ్చర్ల కొనుగోలు కేంద్రానికి వెళ్లి పత్తిని విక్రయించేవారు. దీనివల్ల రవాణా ఖర్చులు పెరగడంతో పాటుగా రైతులు వ్యయప్రయాసలు పడేవారు. ఈ విషయం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన అక్టోబర్ 28న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి నేరుగా ముంబైకి వెళ్లి అక్కడి సీసీఐ కార్యాలయంలో సీసీఐ ఛైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను కలిసి ఈ సమస్యను గురించి వివరించడం, ఈ విషయంగా సానుకూలంగా స్పందించిన గుప్తా బాలానగర్ రైతులు షాద్ నగర్‌లో కూడా తమ పత్తిని అమ్ముకొనేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలోనే డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ వారి ఆధ్వర్యంలో పొరుగున ఉన్న జిల్లాలకు సంబంధించిన మ్యాపింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసామని సీసీఐ అధికారులు శనివారం మెయిల్ ద్వారా సమాచారం పంపారు. జిల్లాల మ్యాపింగ్‌తో పత్తిరైతులు తమ సొంత నియోజకవర్గాల్లోని కేంద్రాల్లోనే కాకుండా భౌగోళికంగా సమీపంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పత్తి ని అమ్ముకొనేందుకు అవకాశం ఏర్పడింది. దీంతో పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకూ ఉన్న సరిహద్దు సమస్య సమసిపోయింది. రైతులకు వ్యయప్రయాసలు, రవాణా ఖర్చులు కూడా తగ్గిపోనున్నాయి. కాగా తన సొంత నియోజకవర్గం జడ్చర్ల లోని రైతుల కోసం అనిరుధ్ రెడ్డి చేసిన ప్రయత్నం రాష్ట్రంలో ఇలాంటి సరిహద్దు సమస్యను ఎదుర్కొంటున్న రైతులందరి సమస్యనూ తీర్చింది. తన కృషి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పత్తి రైతులకు మేలు జరగడం పట్ల అనిరుధ్ రెడ్డి ఆనందం వ్యక్తం చేసారు. ఈ సమస్యనే పరిష్కరించడంలో తనకు సహకరించిన సీసీఐ సీఎండీ లలిత్ కుమార్ గుప్తా, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 50,000 ఇవ్వాలి : రమేష్



**వనపర్తి సూర్య ప్రతినిధి:** మెంథా తుఫాన్ వర్షానికి జిల్లాలో దెబ్బతిన్న వరి పత్తి తదితర పంటలకు ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి జె రమేష్ డిమాండ్ చేశారు. వనపర్తి మండలం నర్సింగాయిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి గోపాల్పేట పోలికే పాడు లలో దెబ్బతిన్న పంటలను స్థానిక నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం పోలికపాడులో మాట్లాడారు. వర్షానికి జిల్లాలో వేలాది ఎకరాల్లో వరి పంట నేలకు ఒరిగి నీళ్లలో పడ్డాయని, పక్వానికి వచ్చిన ఒడ్లు మొలకెత్తి, పక్వం కాని వడ్లు తాలు పోయి రైతుల నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎకరానికి రూ. 40 వేల దాకా పెట్టుబడి పెట్టి 6 కాలం పనిచేశారన్నారు. పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం రైతుల ఆశలను చిదిమేసిందన్నారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి ప్రతి రైతు పంట నష్టాన్ని స్పష్టంగా లెక్కించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్లో ముందుగా నాటిన చేలు కోస్తున్నారని, కొందరు నూర్పిడులు కూడా చేశారని,కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో ధాన్యం ఎక్కడ పోసుకోవాలోఅర్థం కాక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. గోపాల్పేట కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం పోసారని కొనుగోలు ప్రారంభించకపోవడంతో మళ్లీ వర్షానికి తడుస్తుందని ఆందోళన చెందుతున్నారన్నారు. తాడిపర్తి లో కేంద్రం తెరవక రైతులు ఇండ్ల ముందే ధాన్యం పోసుకొని ఆరబెడుతున్నారన్నారు. చాలా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,పోలికే పాడు కేతేపల్లితో పాటు చాలా గ్రామాల్లో కొనుగోలుకు దాన్యం పోసేందుకు స్థలాలు లేవన్నారు.ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలకు శాశ్వత స్థలాలను కేటాయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా గత రబీలో సేకరించిన సన్నధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లించలేదని, వెంటనే చెల్లించాలన్నారు. ఆలస్యంతో ప్రభుత్వం బోనస్ ఎగవేస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ఖరీఫ్లో సేకరించే ధాన్యానికి కనీస మద్దతు డబ్బుతోపాటు, బోనస్ రూ. 500 కూడా కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో బాధితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గోపాల్పేట మండల కార్యదర్శి మంకలి శాంతన్న రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా శనేశ్వర స్వామికి కార్తిక ఏకా ఏకాదశి తిలతైలా అభిషేక పూజలు



**బిజినపల్లి సూర్యన్యూస్:** శ్రీ విశ్వవసు సంవత్సరం కార్తిక మాసం శుక్లపక్షం ఏకాదశి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే తిలతైలా అభిషేకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి కార్తీక ఏకాదశి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు.ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు, కార్తిక దీపారాధన,గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు సాఫ్ట్ బాల్ క్రీడాకారుల ఎంపిక

**మహబూబ్నగర్ క్రీడలు సూర్యన్యూస్:** నవంబర్ 7 నుండి 9వ తేదీ వరకు జగిత్యాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సీనియర్స్ సాఫ్ట్ బాల్ మహిళల టోర్నమెంటుకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి మహిళా జట్టును ఈ రోజు స్టేడియం గ్రౌండ్ మహబూబ్నగర్లో ఉదయము 10 గంటలకు ఎంపిక చేస్తామని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు జి రాఘవేందర్ మరియు నాగరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు .సబ్ జూనియర్స్ మరియు జూనియర్స్ రాష్ట్రస్థాయిలో పాల్గొన్నవారు సీనియర్స్ టోర్నమెంట్ ఆడటానికి అర్హులు .మొదటిసారి సీనియర్స్ టోర్నమెంట్ పాల్గొనేవారు 22 సంవత్సరాలు వయస్సు ఉన్నవారు అర్హులని తెలిపారు.

## ఉమామహేశ్వర దేవస్థానంలో దర్శనాలు యధావిధిగా కొనసాగుతున్నాయి

### - ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో స్వామివారి దర్శనం యధావిధిగా కొనసాగుతున్నాయని ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురిసినప్పటికీ శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో భక్తుల దర్శనాలు యధావిధిగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు. కొండ చర్యలు విరిగి పడుతున్నాయని సమాచారం ఉన్నప్పటికీ ఆలయ ప్రాంగణంలో భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల పరిశీలన



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బండపల్లి, గట్టు రాయిపాకుల గ్రామాల్లో శనివారం నిర్వహించిన భూ భారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు పరిశీలన నిర్వహించారు, డిప్యూటీ తహసిల్దార్ పట్టాభి, సిబ్బంది ఆధ్వర్యంలో రైతుల భూసమస్యలపై వివరాలు నమోదు చేసుకున్నారు, భూ సమస్యల పరిష్కారానికి తగినచర్యలు తీసుకొని పరిష్కరించనున్నట్లు ఉపతాసిల్దార్ పట్టాభి పేర్కొన్నారు, కార్యక్రమంలో ఆ రైలు రామస్వామి, శ్రీనివాసరావు, జిపిఏలు సిబ్బంది , రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ భూమి ఇతరుల పేరుపై నమోదు కావడం, రికార్డు ప్రకారంగా తక్కువ భూమి కలిగి ఉండడం తదితర సమస్యలపై వచ్చిన ఆరోపణలపై రెవెన్యూ అధికారులు పరిశీలన నిర్వహించారు, సంబంధిత రైతులకు తగిన న్యాయం జరిగేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఉప తహసిల్దార్ పట్టాభి పేర్కొన్నారు, రైతుల సమస్యలను పరిష్కరిస్తామని ఆ రైలు రామస్వామి, శ్రీనివాసరావు, గ్రామ పాలన అధికారులు, సర్వేయర్లు, రైతులు తదితరులు పేర్కొన్నారు.

## తూంకుంటలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి కడప పూజలో పాల్గొన్న సంకాపురం రాముడు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, అయిజ మండలం తూంకుంట గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా కడప పూజ కార్యక్రమం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీ సంకాపురం రాముడు గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన కడప పూజలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు ఈ ఆలయ నిర్మాణం చేపడుతున్నామని, భక్తులందరి సహకారంతో త్వరలో ఆలయాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ కె.కె, బిందాస్, భాస్కర్ గౌడ్, మల్లేష్, మల్లేష్, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, మహిళలు, నాయకులు, పెద్దసంఖ్యలో పాల్గొనిస్వామివారికృపకు పాత్రులయ్యారు.

# నేటికీ అభివృద్ధికి నోచుకోని కాలనీ

- 2008లో నాడు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏర్పాటు చేసిన రాజీవ్ నగర్ కాలనీ
- రెండు రోజుల క్రితం కురిసిన తుఫాన్ వర్షానికి నేటి ప్రమాదంతో బురద మయమైన కాలనీ.
- పట్టించుకోని అధికారులు
- ప్రధాన రహదారికి వెళ్లాలంటే కాలనీవాసులు అవస్థలు





**అచ్చంపేట సూర్యన్యూస్:** 2008 సంవత్సరంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఇల్లు లేని నిరుపేదలకు బిపిఎల్ కింద 50 గజాల ప్రకారంగా పంపిణీ చేసి రాజీవ్ నగర్ గా కాలనికి నామకరణం చేశారు. నాటినుండి నేటి వరకు దాదాపు కాలనీలో 200 ఇళ్ళకు పైగానే ఇల్లు నిర్మించుకున్నారు. కానీ వర్షాలు కురిస్తే మాత్రం ప్రధాన రహదారి వెంట రోడ్డుపైకి వెళ్లాలంటే కాలనీవాసులు నానా ఇబ్బంది పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం కురిసిన తుఫాన్ వర్షానికి కాలనీ అతలాకుతలమైంది. కాలనీ మొత్తం నీటిమయంగా బురదమయంగా మారిపోయింది. వర్షాల కారణంగా ముళ్ళపదులు కంపచెట్లు ఏపుగా పెరిగి పాముల బెడద ఎక్కువైంది. మూడు రోజులైనా కాలనీలో ఊట గుంటలు పుట్టడంతో కాలనీవాసులు ఇళ్ళకు వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. తుఫాన్ అనంతరం కాలనీ వైపు ఏ ఒక్క అధికారి కన్నెత్తి చూడలేదని పేదవాళ్ళు నివసించే కాలనీ పై దృష్టి పెట్టలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సంబంధించి పేదవాళ్లు నివసించే రాజీవ్ కాలనీ పై ప్రత్యేక దృష్టి పెట్టి కాలనీలో విద్యుత్ స్తంభాలు ప్రధాన రహదారి వెంట విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు, బీటీ రోడ్డు నుంచి కాలనీ వరకు సిసి రోడ్డు నిర్మాణం, వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## పెండింగ్‌లో ఉన్నఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్



**వనపర్తి సూర్య ప్రతినిధి:** ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఆదేశించారు.శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, సహా పెండింగ్ లో ఉన్న ఫారం లో పరిష్కారం అంశంపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్ తో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ మరో రెండు రోజుల గడువులో గా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ విషయంపై బూత్ లెవెల్ అధికారులను పూర్తిస్థాయిలో యాక్టివేట్ చేయించి వేగంగా పని జరిగే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఫారం 6, 7, 8 పెండింగ్ అప్లికేషన్లను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.వీసీ అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు బిఎల్ఓ ఆప్‌లో లాగిన్ కాకుండా ఉన్న బీఎల్ఓల జాబితా తీసి వారి నా ఆక్టివేట్ చేయాలని సూచించారు.ఫారం 6, 7, 8 అప్లికేషన్లు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు.సమావేశంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం : ఎస్పీ డి.జానకి





**పాలమూరు సూర్యన్యూస్:** అమరవీరుల స్మారక వారసవాల్లో భాగంగా శనివారం జడ్చర్ల రూరల్ సర్కిల్ పరిధిలోని రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో యువకులు, పోలీస్ సిబ్బంది కలిసి మొత్తం 85 యూనిట్ల రక్తదానం చేసినట్లు ఎస్పీ డీ.జానికి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "రక్తదానం ఒక గొప్ప మానవీయ సేవ అని, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడుతుందన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు భద్రత కల్పించడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉంటుందన్నారు. రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులకు పోలీస్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు , జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్సై శివానందం గౌడ్, బాలానగర్ ఎస్ఐ లెనిన్, మిడ్జిల్ ఎస్ఐ శివప్రసాద్,జడ్చర్ల రూరల్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్ మండలాల ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం ప్రారంభం

### -ఆలయ కమిటీ అధ్యక్షులు పసుపుల సుందర్ గురుస్వామి



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం నుంచి భక్తి పూర్వక సేవా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మాల స్వీకరణ చేస్తున్న ప్రతి అయ్యప్ప స్వామికి దేవాలయ కమిటీ తరపున ప్రతిరోజు మధ్యాహ్నం నిత్య అన్నదానం కార్యక్రమం కొనసాగనుందని ఆలయ కమిటీ అధ్యక్షులు పసుపుల సుందర్ గురుస్వామి,కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పసుపుల సుందర్ గురుస్వామి మాట్లాడుతూ, "అయ్యప్ప స్వామి సేవలో భాగంగా ప్రతి సంవత్సరం ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాట్లు తెలిపారు దీక్షలో ఉన్న స్వాములు క్రమశిక్షణ, నియమ నిష్ఠలతో ఉంటారు వారికి అన్నదానం చేయడం ద్వారా భక్తి భావం పెరుగుతుంది, ఇది ఒక మహా పుణ్యకార్యం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మద్దతు ఇస్తున్న దాతలందరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు వారందరికీ కలుగాలని అన్నారు అదేవిధంగా ఇంకా చాలా మంది దాతలు ముందుకు వచ్చి అయ్యప్ప సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. అలాగే భక్తులు ఈ పవిత్ర కార్తీక మాసంలో నియమ నిష్ఠలతో దీక్షలు చేపట్టి, అయ్యప్ప స్వామి సేవలో పాల్గొనాలని ససూచించారు. ఆలయ పరిసరాల్లో భక్తుల కోసం తాగునీరు, బాత్రూమ్స్ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు కూడా కమిటీ సభ్యులు తెలిపారు. దేవాలయంలో అయ్యప్ప స్వామి అష్టోత్తర శతనామ పఠనం, భజనలు, హారతలతో ప్రతి రోజు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా నోట్ పుస్తకాల పంపిణీ



**మక్తల్ సూర్యన్యూస్:** తెలంగాణ క్రీడా, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి నాగేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి నాగేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు చేయూతనందిస్తూ మక్తల్ అభివృద్ధిలో దిక్సూచిగా నిలుస్తున్న మంత్రివర్యులు వాకిటి శ్రీహరి జన్మదినం విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది అని పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం చదువులో వారికి వెన్నుదన్నుగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు ముఖ్య అతిథిగ విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తాకి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. పాఠశాలలో మౌలిక సమస్యలు ఏవి ఉన్నా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి ప్రవీణ్ కుమార్, వాకిటి భీమేష్, వాకిటి అనిల్, శంకర్, కౌన్సిలర్ మోగులప్ప విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్‌లో శనివారం రాష్ట్ర మత్స్య పాడి పరిశ్రమ క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ సరాఫ్ మాట్లాడుతూ శ్రీహరి ముదిరాజ్ సంఘం వాసి కావడం మాకు అత్యంత గర్వంగా ఉందని సంఘ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ముదిరాజ్ సంఘానికి కావలసిన భవనం మత్స్య కారులకు కావలసిన చేప పిల్లలు వలలను అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ప్రజా సేవలో తరించేందుకు మంత్రి వాకిటి శ్రీహరికి భగవంతుడు పూర్తి ఆయురారోగ్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. ముదిరాజ్ సంఘం యావత్తు మంత్రి వాకిటి శ్రీహరి వెంబడి ఉంటుందని తెలిపారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్,మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మెన్ కోణంగేరి హనుమంతు, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు పళ్ల వెంకట్రాములు, సభ్యులు వకీల్ ప్రశాంత్, షేరనపల్లి గోపాల్, ల్యాబ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నివారణ పట్ల అవగాహన
### - ఆకట్టుకున్న పోలీసు కళాబృందం ప్రదర్శన



**పాలమూరు సూర్య న్యూస్:** ప్రజా భద్రత – పోలీసు బాధ్యత" కార్యక్రమం లో భాగంగా శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఐటిఐ కళాశాల విద్యార్థులకు నేరాలు నివారణ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థులకు మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణ, చైల్డ్ ట్రాఫికింగ్, ఈవ్ టీజింగ్, మత్తు పదార్థాల వినియోగం ప్రమాదాలపై సురక్ష పోలీసు కళాబృందం ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.ప్రతివిద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదగాలని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, చట్టవిరుద్ధ చర్యలను గమనించినపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏహెచ్‌టి, షీటీం, సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఫార్మసీ విభాగంలో ప్రొ స్వాతికి పై హెచ్డీ ప్రదానం

**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** శనివారం పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలన భవనములో పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.స్వాతిని నిపాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్.శ్రీనివాస్ మరియు పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రమేష్ బాబు బి.స్వాతిని ఫార్మసీ విభాగంలో పీహెచ్డీ సాధించినందుకుగాను అభినందించారు. డాక్టర్ బి స్వాతి మానవాళి సంక్షేమం ఆరోగ్యం ప్రకృతి సంరక్షణను ఆకాంక్షిస్తూ ఇన్ సిలికో బయో యాక్టివిటీ ప్రీడిక్షన్ డెవలప్మెంట్ ఆఫ్ ఏవాల్యుయేషన్ ఆఫ్ డ్రగ్స్ ఫార్ములేషన్ ఫర్ ఇన్హైన్స్ తెరపిటిక్ అవుట్‌కం అనే అంశంపై చేసిన పరిశోధనకు పాలమూరు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి స్వాతికి తమిళనాడు అన్నామలై యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన బి స్వాతి పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. చెట్లు వాటి ఉపయోగాలు రోగాలను నయం చేయడానికి చెట్లలోని ఏకెమికల్ ఉపయోగపడుతుంది. దానిని సమాజానికి ఏవిధంగా వాడుకలోకి తీసుకురావాలనే అంశాలపై తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీ గైడ్ ప్రొఫెసర్ ఎం మేనక మరియు కోగైడ్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షణలో



పరిశోధన చేశారు. డాక్టర్ బి స్వాతి, విద్యాభ్యాసము వనపర్తి లోని సెయింట్ థామస్ హై స్కూల్లో పూర్తి చేసింది రావ్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ బి ఫార్మసీ శ్రీ సరోజినీ రాములమ్మ ఫార్మసీ కళాశాలలో ఎం ఫార్మసీ ఘట్కేసర్ లోని మదర్ తెరిసా ఫార్మసీ కళాశాలలో పూర్తి చేశారు .ఈ సమావేశంలో ఫార్మసీ ప్రిన్సిపల్ ఫార్మసీ కళాశాల డా. రవికాంత్, హెచ్ ఓ డి ఫార్మసీ కళాశాల డాక్టర్ ప్రభాకర్ రెడ్డి,డా. చిన్నాదేవి, డా. సుజాత, డా, శారద, డా. ఈశ్వర్, డా. సోమేష్, సుష్మిత,డా. రవి కుమార్, డా శిలాస్, తదితర ఫార్మసీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## హాస్టల్ ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీజేపీ ఆందోళన ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

**ఐజ సూర్య న్యూస్ :** హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యత లేని ఆహారం అందించి, ఫుడ్ పాయిజన్‌కు గురిచేస్తున్న సంఘటనలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అయిజ పట్టణ, మండల శాఖల వారు శనివారం కొత్త బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. బీజేపీ అయిజ పట్టణ అధ్యక్షుడు శ్రీ కంపాటి భగత్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీ గోపాలకృష్ణ మరియు ఇతర ముఖ్య నాయకులు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు విద్యార్థులను ఉద్దే శించి మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ధర్మవరంలో జరిగిన సంఘటన చాలా బాధాకరమని అన్నారు. బీసీ బాలుర హాస్టల్‌లో చెడు ఆహారం తిని 55 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారని, ఆ సంఘటన మరువక ముందే అదే మండలంలోని ఎస్సీ గురుకులంలో మరో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని వారు మండిపడ్డారు. విద్యార్థులు హాస్టల్‌కి చదువుకోవడానికి వెళ్తున్నారు తప్ప, ఫుడ్ పాయిజన్ అవ్వడానికి కాదు. ఇది చిన్న తప్పు కాదు, విద్యార్థుల ఆరోగ్యం, ప్రాణాలకు ప్రమాదం" అని నాయకులు అన్నారు. ప్రభుత్వం తనిఖీలు సరిగ్గా నిర్వహిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని వారు అభిప్రాయపడ్డారు. ఇటీవల



వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో కూడా ఇలాంటి ఘటనలు జరిగా యని గుర్తు చేశారు. ప్రతిసారి విచారణ చేస్తామని చెప్పడం తప్ప, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కింది ప్రశ్నలు వేశారు పిల్లలకు ఇచ్చే ఆహారం నాణ్యతపై తనిఖీలు ఎక్కడ చెడు ఆహారం ఇచ్చిన కాంట్రాక్టర్లు ఇంకా ఎందుకు పనిచేస్తున్నారు? ఈ ఘటనకు బాధ్యులైన అధికారులు ఎవరు? బీజేపీ నాయకులు ప్రభుత్వం ముందు ఈ డిమాండ్లు ఉంచారు. హాస్టళ్లపై తక్షణమే సమగ్ర తనిఖీలు చేపట్టాలి. చెడు ఆహారం సరఫరా చేసిన కాంట్రాక్టర్లను వెంటనే రద్దు చేయాలి. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతిరోజూ ఆహార నాణ్యతను నమోదు చేసే నిబంధనను తప్పనిసరిగా అమలు చేయాలి. విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ లేకపోతే, వారి ఆరోగ్యం కోసం బీజేపీ ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధంగా ఉందని, పిల్లలపై నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, లక్ష్మాచారి, రాజశేఖర్, తుంకుంట అంజి, ఖుషి, అంతంపల్లి కృష్ణ, బసనగౌడ్, రవి గౌడ్, సోమ రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిగా అజహారుద్దీన్ నియామకం ఎంత వరకు సమంజసం?
### - రఘువీర్ యాదవ్ ఘాటు విమర్శ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** గతంలో ఒకసారి భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎన్నికైన మాత్రాన మంత్రిగా నియమించవచ్చా? వయసులో ఉన్నప్పుడు క్రికెట్లో కంటిన్యూగా మూడు సార్లు మొట్టమొదటి సారిగా సెంచరీలు కొట్టినంత మాత్రాన మంత్రి వర్గానికి అర్హుడా? లేక ఒక ముస్లిం అయినంత మాత్రాన కనీస అర్హతలు లేకుండా మంత్రిగా ఎన్నుకో బడవచ్చా? అంటూ రఘువీర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కుటుంబ వారసత్వం తో పాటు ముస్లిం సంతృతీకరణ విధానం అన్నారు .గతంలో కూడా ఎవరు అడగకుండానే ఆనాటి పండిత జవహర్లాల్ నెహ్రూ కేవలం ముస్లింలు అయినంత మాత్రాన్ని ముస్లిం ప్రముఖులకు ప్రథమ విద్యాశాఖ మంత్రిగా కమ్యూనిస్టు సంతృప్తి కరణ కోసం చేసిన ఘనత ఉంది. ఆయన వారసురాలైన శ్రీమతి ఇందిరా గాంధీ హయాంలో బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నుంచి కూడా ముస్లింలను మినహాయించి ముస్లిం సంతృతీకరణ విధానాన్ని కొనసాగించిందన్నారు ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ హయంలో ఇది మరింత పరాకాష్టగా మారి షాబానో కేసులో చట్టాన్ని సవరించి ముస్లిం మహిళలకు అన్యాయం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు ఏ విధానాన్ని సోనియాగాంధీ హయాంలో ముస్లింల తో పాటు క్రిస్టియన్ మైనారిటీ సంతృప్తికరణ విధానాన్ని కొనసాగించి, విదేశీఇటలీ వారసులను తన కోటరీలో నియమంపజేసుకొని రిమోట్ కంట్రోల్‌తో పీవీ నరసింహారావు గవర్నమెంట్ నడిపించిన ఘనత సోనియాగాంధీకి దక్కిందన్నారు హిందూత్వ వాదుల వ్యతిరేక వైఖరిని కొనసాగిస్తుంటే రేవంత్ రెడ్డి సర్కారు కూడా అదే విధానాన్ని నేడు కొనసాగించి ముస్లింల గంప గుట్ట ఓట్ల కోసం ఎన్నికల నియమావళి కి వ్యతిరేకంగా వారం రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల జరుగుతున్న వేళ అక్కడ ఒక లక్ష ముస్లింలు ఓట్ల కోసం అజారుద్దీన్ నియామకంపై కోర్టులు మొట్టికాయలు కొట్టినప్పటికీ గవర్నర్ కోట కఎమ్మెల్సీ నియామకాన్ని రద్దు చేసినప్పటికీ నేడు ఎలాంటి అర్హత లేకుండా రాజ్యాంగంలో ఉన్న ఒక లోసుగును మంత్రిగా ఎన్నికైన తర్వాత ఆరు నెలల వరకు వెళ్లిపోవచ్చని ఒక విధానాన్ని ఈ ఎన్నికల దృష్ట్యా దుర్వినియోగం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ దుర్మరమని అయన మండిపడ్డారు ప్రధాన ప్రతిపక్షంగా భారతీయ జనతా పార్టీ ఈ విషయంలో పత్రికల్లో లీకులు వచ్చిన రోజే ఎన్నికల కమిషన్ కంప్లైంట్లు ఇచ్చినప్పటికీ వాటిని తుంగలో తొక్కి ఎవరేమి చేస్తే నాకేమి సిగ్గు అన్న విధానంగా “”తిడితే గాలికి పాయె తింటే లోనికి పాయె”” అన్న చందాన లోక మంతా అజహరుద్దీన్ నియమాకానికి వ్యతి రేకంగా కోడై కూస్తుంటే ఆ నిరసనల మధ్యనే మంత్రివర్గంలోకి తీసు కోవడం దురదృష్టకరమన్నారు. కోర్టు పరిధిలో నిల బడని రాజ్యాంగ నియమాలకు వ్యతి రేకంగా ఎన్నో నిర్ణయాల ను తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వానికి ఇది ఒక లెక్కనా? ఎన్నికల్లో లబ్ది పొందాలన్న ఏకైక లక్ష్యంగా నియమించిన అజహారుద్దీన్ నియామకము కాంగ్రెస్ ఎంత మాత్రం ఉపయోగకరంగా ఉండదన్నారు బీసీ రిజర్వేషన్ల విషయంలో ,అదేవిధంగా అమలు చేయని ఆరు హామీలు 66 రకాల మోసాలకు గురవుతున్న తెలంగాణ ప్రజల నిరసనకు గుర్తుగా జూబ్లీహిల్స్ ఉపనిక ఫలితం ఉండబోతుందన్నారు భారతీయ జనతా పార్టీ కనీసం 10,000 మెజార్టీతో హిందూ వ్యతిరేక పార్టీలైన కాంగ్రెస్ బిఆర్ ఎస్ లను ఓడించి అభివృద్ధియే ఏకైక తారక మంత్రంగా భారతీయ జనతా పార్టీని గెలిపించ బోతున్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ డాక్టర్ వినీత్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధమినీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. 30 పోలీస్ ఆక్ట్ నవంబర్ 30వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## అధికారులనిర్లక్ష్య వైఖరే ధర్మవరం బీసీ హాస్టల్ విద్యార్థుల కు శాపం గా మారింది



**ఐజ సూర్యన్యూస్:** గద్వాల జిల్లా హాస్పటల్లో విద్యార్థుల ను పరామర్శించినజిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ధర్మవరం బీసీ హాస్టల్ విద్యార్థులు ఫుడ్ పాయిజాన్ కారణం గా అశ్వస్థ గురై దాదాపుగా 58 మందివిద్యార్థులు గద్వాల ప్రభుత్వ హాస్పటల్ నందు చికిత్సపొందుదుతున్నా విషయం తెలుసుకొని మంద కృష్ణ మాదిగ సైన్యం ఎమ్మార్పీఎస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన నాయకత్వం హాస్పిటల్ కు చేరుకుని బాధితుల ను పరామర్శించటం జరిగింది. అలాగే వారి ఆరోగ్య పరిస్థితి గురించి డ్యూటీ డాక్టర్స్ తో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎమ్మెస్ పి జిల్లా కన్వీనర్ ఐజ రాజు మాదిగ మాట్లాడుతూ జిల్లా లో సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల కు రోజు రోజు కు రక్షణ లేకుండా పోతుంది. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేక పోవడం హాస్టల్ వార్డెన్స్ బాధ్యత రహితంగా వ్యవారిస్తున్నారు. దీనితో సంక్షేమ హాస్టల్స్ పూర్తిగా నిర్లక్షానికి గురవుతున్నాయ్. కొన్ని హాస్టల్స్ లో వంట వారిదే పెత్త నం సాగుతూ ఇలాంటి నిర్లక్ష్యం గా వంటలు చేస్తూ పిల్లల ప్రాణాలతో చాలగటం ఆడుతున్నారు. కావున జిల్లా కలెక్టర్ ఈ సంఘటన పై పూర్తి స్థాయి లో విచారణ జరిపంచి బాద్యులైన వారి పై తగు చర్యలు తీసుకోవాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎమ్మార్పీఎస్ బృందం పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బాలయ్యకు ఘన సన్మానం



**పాలమూరు సూర్య న్యూస్:** దేవరకద్ర మండలం, గోపాల్ పల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తు పదవి విరమణ పొందిన బాలయ్య ను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పదవి విరమణ మహోత్సవం లో బహుజన టీచర్స్ ఫెడరేషన్ ( బిటిఎఫ్ ) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు,రాష్ట్ర కార్యదర్శి పట్నం చెన్నయ్య, కడం బాల శంకర్, మేడం విజయ్ కుమార్ పాల్గొన్నారు. బాలయ్య విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులోనూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# దళిత ఆత్మగౌరవ పోరాట ర్యాలీకి హైదరాబాద్‌కు బయలుదేరిన గద్వాల ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఐజ సూర్య న్యూస్ :** సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఖండిస్తూ, ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న దళిత ఆత్మగౌరవ పోరాట ర్యాలీ లో పాల్గొనేందుకు జోగులాంబ గద్వాల జిల్లా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు శనివారం ఉదయం హైదరాబాద్‌కు బయలుదేరారు. దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సీజే గావాయ్పై మతోన్మాద భావాలు కలిగిన వ్యక్తి తీర్పు సందర్భంగా బూటు విసరడాన్ని ఎంఆర్పిఎస్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిని కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడిగా కాకుండా, భారత రాజ్యాంగ వ్యవస్థపై జరిగిన దాడిగా, అలాగే యావత్ దళిత సామాజిక వర్గంపై జరిగిన దాడిగా నాయకులు అభివర్ణించారు. ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ, "దళితుడైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే ఈ దేశంలో రక్షణ లేకుండా పోతే, ఈ దేశంలో సామాన్య దళిత సమాజానికి రక్షణ ఎక్కడ?" అని ప్రశ్నించారు. రాజ్యాంగ వ్యవస్థలో కీలక స్థానంలో ఉన్న దళితుడిపైనే



ఇలాంటి చర్యలు జరుగుతుంటే, సామాన్యుల భద్రత ప్రశ్నార్థకమవుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడికి నిరసనగా, దళిత ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు శనివారం హైదరాబాద్ నడిబొడ్డున చేపట్టనున్న పోరాట ర్యాలీలో పాల్గొని నిరసన తెలియజేయడానికి జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు బయలుదేరినట్లు తెలిపారు.

## న్యాయం కోసం రైతన్న ఆవేదన

### వడ్డేపల్లి డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్

**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండలం శివారులోనీ సర్వే నెంబర్ 194/అ లో 1ఎకర 29 గుంటల ఇనాం భూమి ఉన్నది. ఇట్టి భూమి సమస్యను పరిష్కరించాలని వడ్డేపల్లి తహసీల్దార్ శివ కుమార్, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు అందజేశారు, అయితే మా భూమి సమస్య పరిష్కారం కాకముందే వడ్డేపల్లి డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి లక్షల్లో లంచం తీసుకోని అక్రమంగా మా భూమిని ఇతరులకు రాత్రికి రాత్రే ఆన్లైన్ చేసాడు, మా భూమిని ఇతరులకు అక్రమంగా ఎందుకు చేసావని అడుగగా గద్వాల ఆర్డీవో కార్యాలయం నుండే ఆన్లైన్ అయ్యిందని, గద్వాల ఆర్డిఓ అక్రమంగా ఓవర్సీ జారీ చేశారని అలా జారీ చేయడం ద్వారానే అక్కడి నుండే మీ భూమి ఆన్లైన్ అయిందని చెప్తున్నాడు, వడ్డేపల్లి తాసిల్దార్ శివకుమార్ ని ఇట్టి సమస్య గురించి అడిగితే నాకు సంబంధం లేదు అంతా



డిప్యూటీ తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి చేశాడని చెప్తున్నాడు. రిజిస్ట్రేషన్లు మొత్తం అతనే చేస్తున్నాడని చెప్పాడు. ఇట్టి భూమికి ఇనాం వారసులమైన మేము పట్టా దారు పాసు పుస్తకముల కోసం మేము కార్యాలయాల చుట్టూ తిరుగుతుండగా డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి అక్రమ ఆన్లైన్ చేయడంతో మాకు అన్యాయం జరిగిందని అతని మీద వెంటనే చర్యలు తీసుకోవాలని, తహసీల్దార్ శివ కుమార్ ఉన్న కూడా అక్కడ డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి నే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు... భూమికి వారసులైన మాకు గద్వాల ఆర్డీవో ఎలాంటి ఫామ్ 2 నోటీసులు ఇవ్వకుండా, ఇయరింగ్ పెట్టకుండా అక్రమంగా ఓవర్సీ ఇవ్వడం వల్ల మాకు తీవ్ర అన్యాయం జరిగింది. కావున వీరిపై చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలనీ మహేష్ తండ్రి మద్దిలేటి ఆవేదన వ్యక్తం చేశారు.

## బీసీ సంక్షేమ వసతి గృహం నందు అస్వస్థతకు గురైన విద్యార్థులు

### విద్యార్థులను పరామర్శించిన అలంపూర్ కాంగ్రెస్ నాయకులు

**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండలం ధర్మవరం గ్రామము బీసీ సంక్షేమ వసతి గృహం నందు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం విద్యార్థులు భోజనం చేసిన తర్వాత అవస్థతకు గురి కావడం జరిగినది. ఇందులో 55 మంది విద్యార్థులకు వాంతులు విరోచనాలు కావడంతో అప్రమత్తమైన హాస్టల్ సిబ్బంది జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వాసుపత్రికి హుటాహుటిన తీసుకువెళ్లి వారికి చికిత్సను అందించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అలంపూర్ మాజీ శాసనసభ్యుడు ఏఐసిసి కార్యదర్శి ఎస్.ఏ.సంపత్ కుమార్ హాస్పటల్ సూపర్డెంట్ తో చరవానిలో మాట్లాడి విద్యార్థుల యోగక్షేమాలలు అడిగి తెలుసుకున్నారు. వీరిలో 32 మంది విద్యార్థులు డిశ్చార్జ్ అయ్యారని 23 మంది కూడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అంటూ మాజీ శాసనసభ్యునికి తెలియజేశారు. ఈ విషయాన్ని విన్న అలంపూర్ మాజీ శాసనసభ్యుడు విద్యార్థులందరికీ మెరుగైన వైద్యం అందించి చూడాలని చరవాణిలో తెలియజేసారు. ఏఐసిసి కార్యదర్శి ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాలమేరకు అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, గ్రంధాలయ చెర్మన్ నీలి శ్రీనివాసులు మరియు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ప్రతి విద్యార్థి దగ్గరకు వెళ్లి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని హాస్పిటల్ వైద్యులకు మంచి వైద్యం అందించాలని కోరారు.



# యాపట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

## పేదల గృహ కలలకు రెక్కలు ప్రభుత్వ సంకల్పమే లక్ష్యం

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని యాపట్ల గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి పరశురాం, కాంగ్రెస్ నాయకులు కృష్ణ గౌడ్, కో–ఆప్షన్ మెంబర్ జాంగీర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి నరేష్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కలగా కాక, నిజంగా వాస్తవమయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడి ఇంటికి గృహం అందే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సౌకర్యాల కోసం గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని,



గృహ నిర్మాణాల నాణ్యతపై అధికారులు పర్యవేక్షణ చేయాలని కూడా సూచించారు. కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, పరమేష్, బాలచందర్, చంద్రు నాయక్, మొర గోపాల్, గంటే వెంకటేష్, కొండల్, లింగస్వామి, సుగురి కృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో పేద కుటుంబాలకు ఇళ్లు కట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.

## ఇటిక్యాల బీసీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్...విద్యార్థులను పరామర్శించిన అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండలం ధర్మవరం గ్రామంలో బీసీ హాస్టల్‌లో కలుషిత ఆహారం కారణంగా 55 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే శ్రీ విజయుడు గద్వాల్ గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకుంటూ విద్యార్థులకు మెరికైనా వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన ఎమ్మెల్యే. తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యంపై పూర్తి స్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య హత్య కేసును చేదించిన వనపర్తి పోలీసులు



**వనపర్తి సూర్య ప్రతినిధి:** వివాహేతర సంబంధం మోజులో కట్టుకున్న భర్తను ప్రియుడితో కలిసి కడతేర్చింది ఈ సంఘటన వనపర్తి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా కేంద్రంలోని గణేష్‌నగర్‌లో నివాసం ఉంటున్న కురుమూర్తి (42)ఓ మాల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. తన సోదరుడు మూడు రోజులుగా కనిపించడం లేదని చెన్నమ్మ అక్టోబర్ 28న పోలీసులకు పిర్యాదు చేశారు. వనపర్తి పట్టణ రెండో ఎస్ఐ. శశిధర్ కేసును నమోదు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు కురుమూర్తి భార్య నాగమణి మెట్టుపల్లికి చెందిన నందిమల్ల శ్రీకాంత్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలో తనవివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని ఇద్దరు కుట్రపన్ని కురుమూర్తిని హత్య చేశారు. అనంతరం సెల్ఫ్ డ్రైవింగ్ పేరిట వనపర్తిలో కారు అద్దెకు తీసుకొని శ్రీశైలం వెళ్లి డ్యాంలో కురుమూర్తి మృతు దేహం పడేశారు. కురుమూర్తి సోదరి చెన్నమ్మ పట్టణ పోలీసులకు పిర్యాదు చేయడంతో నాగమణి, శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా హత్య ఉదంత బయటపడింది. కురుమూర్తి మృతుదేహం కోసం నిందితులిద్దరిని శ్రీశైలం డ్యాం వద్దకు తీసుకెళ్లి పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.

## ప్రమాదవశాత్తు చిలుకల వాగులో జారిపడి వ్యక్తి మృతి



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని దాసర్లపల్లి గ్రామానికి చెందిన మల్కేడి శంకర్‌జీ (45) ప్రమాదవశాత్తు వాగులో మునిగి మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం, శంకర్ బైక్‌పై దాసర్లపల్లి నుండి మామిళ్లపల్లి గ్రామానికి వెళ్తుండగా, ఉధృతంగా ప్రవహిస్తున్న చిలుకల వాగు దాటే ప్రయత్నంలో కాలుజారి వాగులో పడ్డాడు. ఈత రాకపోవడంతో నీటిలో కొట్టుకుపోయి మరణించాడు. మృతునికి భార్య కవిత, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే భర్త మృతిచెందడంతో భార్య కవిత విలపించిన తీరు హృదయవిదారకంగా మారింది. సమాచారం అందుకున్న వెంటనే ఉప్పునుంతల తహసీల్దార్ సునీత, ఎస్సై వెంకట్‌రెడ్డి ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం తరపున సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎమ్మెల్యేజి జిఎంఆర్ కృషితో ఊక చెట్టు వాగుపై హై లెవెల్ వంతెన పనులు ప్రారంభం



**మదనాపురం సూర్య:** మదనపూర్ మండలం సమీపంలోని ఊక చెట్టు వాగు పై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులతో పాటు అప్రోచ్ నిర్మాణ పనులకు 6 కోట్ల నిధులు మంజూరు అయిన సందర్భంగా నేడు పనులు ప్రారంభించడం జరిగింది. స్థానిక నాయకులు వీక్షించి పనుల ప్రారంభానికి ఆరు కోట్ల నిధులు మంజూరు చేయించిన దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పదవి విరమణ చేసిన ఉపాధ్యాయురాలని సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయురాలు పనిచేస్తున్న వజ్రమ్మ పదవీ విరమణ మహెూత్సవ సభ ప్రధానోపాధ్యాయురాలు సరళ అధ్యక్షతన బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జీవన్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ. 37 సంవత్సరాలుగా తన ఉపాధ్యాయ జీవిత కాలంలో ఎలాంటి మచ్చ లేకుండా అంకిత భావంతో బోధనలో క్రమశిక్షణతో, ప్రేమాభిమానాలతో, ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చి, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా, పలుమార్లు అవార్డులు పొందిన వజ్రమ్మ టీచర్ పదవి విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజన్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పద్మశాలి సంఘం నాయకులు కోట కిషోర్, పులిజాల రమేష్, దాసు శ్రీనివాసులు, చిలువేరు ధనరాజ్, వనం గీత, గుర్రం హైమావతి పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి వజ్రమ్మ బుచ్చయ్య దంపతులకు సన్మానం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందనడం సరికాదు
### - పార్టీ లైన్ దాటి ఎవరైనా మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు
### - డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం మాజీ పర్సన్ ఇన్చార్జ్ గంజి ఆంజనేయులు చెప్పడం సరికాదని డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గంజి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యేను విమర్శిస్తూ మాట్లాడడం సబబు కాదన్నారు. ఒకవేళ మీకు ఏమైనా బాధ కలిగితే సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేతో మాట్లాడాలి కాని ఇలా బహిరంగంగా విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరపున రెండు పర్యాయాలు కౌన్సిలర్లుగా గెలిచిన మీరు సొంత ఆస్తులను కాపాడుకోవడానికి బీఆర్ఎస్ లో చేరినప్పుడూ మీకు పార్టీ గుర్తుకు రాలేదా అని అన్నారు. కష్టకాలంలో పార్టీ ఉన్నప్పుడూ మీరు విడిచిపెట్టి పోయారని అన్నారు. ఏ నాయకుడైనా, కార్యకర్త అయినా పార్టీ లైన్ దాటి మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. సమావేశంలో నాయకులు మైత్రి యాదయ్య, రామకృష్ణ, తిరుమల వెంకటేష్, నాచ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా పత్తి కొనుగోలు...



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** 44వ జాతీయ రహదారి మీదుగా సమీపంలో శ్రీ వరసిద్ధి వినాయక కాటన్ మిల్లులో భారత పత్తి సంస్థ ఆధ్వర్యంలో యధావిధిగా పత్తి కొనుగోలు కొనసాగుతున్నాయని మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డ స్వామి సెక్రటరీ ఎల స్వామి తెలిపారు. శనివారం రైతుల నుంచి నేరుగా పత్తి కొనుగోలు చేపట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన గిట్టుబాటు ధర ప్రకారం నాణ్యత ప్రమాణాలు బట్టి ధర నిర్దేశించడం జరుగుతుందని తెలిపారు. ముందుగా స్లాబ్ బుక్ చేసుకున్న రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల ఇబ్బందులు ఎదుర్కొనకుండా సకాలంలో తీసుకొచ్చి అమ్ముకోవాలని తెలిపారు. రైతుల వెంట ఆధార్ కార్డు పాసుబుక్కు బ్యాంకు ఖాతా ఫోన్ నెంబర్లు లింక్ ఉన్న ఆధార్ కార్డు వంటివి తీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని పత్తి రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఐ అధికారులు మార్కెట్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లను పోరాడి సాధించుకోవాలి
### బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ బలిజ వీరేష్
### 3వ తేదీన మండల తహసిల్దార్లకు వినతి పత్రం అందజేత
### 5వ తేదీన జిల్లా కలెక్టర్లకు రిప్రజెంటేషన్ అందజేత



**నర్వ సూర్యన్యూస్:** బీసీ రిజర్వేషన్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడి సాధించుకుందామని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ బలిజ వీరేష్ అన్నారు. స్థానిక ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడానికి తొమ్మిదవ షెడ్యూల్లో రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం చేర్చాలని రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి డాక్టర్ విశారదన్ మహరాజ్, మాజీ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల భారీ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కాబోతున్నారు. జిల్లాజేఏసీ కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోనూ రాబోయే రోజుల్లో ధర్నాలు రిలే నిరాహార దీక్షలు త్వరలో బిసి రిజర్వేషన్ల నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. బిసిలకు తరతరాలుగా అన్యాయం జరుగుతుందని. విద్య,ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు రాజకీయ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లపై ఏకమై పోరాడటానికి భాగస్వాములై మద్దతు ఇవ్వాలని కోరారు.

## తడిసిన ధాన్యాని మద్దతు ధరకు కొనాలి రైతులను ఆదుకోవాలి
### బీజేపీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** అల్పపీడనంతో భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన పంటలు మొత్తం దెబ్బతిన్నాయని అన్నారు.మొదట్లో వర్షం కురియక ఆదిలోనే రైతులు దెబ్బతిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తరువాత ఎడ తెరిపి లేని వర్షాలతో పత్తి,కంది పంటలు ఎదగక నష్టపోయారని అన్నారు.కాస్తో కూస్తో చేతికి అందాల్సిన పత్తి,వరి పంటలు తుఫాన్ కారణంగా పూర్తిగా నష్టం జరిగిందన్నారు.చేతికి అందాల్సిన సమయంలో రైతులను వర్షం కోలుకోలేని దెబ్బ తీసిందని అన్నారు.పత్తి తడిసిపోయిందని వరి పంట నెలకు ఒరిగిందని వడ్లు వర్షం నీటిలో కొట్టుకుపోయి రైతును నిండా ముంచిందని ఆవేశం వ్యక్తం చేశారు.పెట్టుబడి చేతికి అందక రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.ప్రభుత్వమే తడిసిన పంటను పూర్తి మద్దతు ధరకు కొని ప్రతి రైతుకు నష్ట పరిహారం కింద 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అనుమానాస్పదంగా 4గేదెలు మృతి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** అనుమానాస్పదంగా గేదలు మృతి చెందిన సంఘటన నవాబుపేటలో చోటు చేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల మండలం,ఉదండాపూర్ గ్రామానికి చెందిన భాస్కర్ గౌడ్ అనే వ్యక్తి ప్రస్తుతం నవాబుపేటలో ఉంటూ మండల పరిధిలోని యన్మన్ గండ్ల శివారిలో రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి అందులో గేదెల షెడ్డు నిర్మించి,13గౌడీ గేదెలను పోషణ చేస్తూ కుటుంబంతో జీవిస్తున్నాడు,కాగా ఈనెల 31వ,తేదీ శుక్రవారం రాత్రి యధావిధిగా గేదెలను షెడ్డులో కట్టేసి రావడం జరిగింది.శనివారం తెల్లవారుజామున భాస్కర్ గౌడ్ గేదెల షెడ్డు కు వెళ్లి చూడగా నాలుగు గేదెలు నురుగు కక్కుకొని చనిపోయి ఉన్నాయి.ఇంక మూడు గేదెల పరిస్థితి విషమంగా ఉందని,కాగా భాస్కర్ గౌడ్ పక్క పొలం కిష్టారం నరసింహులు అను వ్యక్తి శుక్రవారం తన వరి పైరుకు మందు పిచికారి చేయడానికి భాస్కర్ గౌడ్ యొక్క బకెట్లను నీళ్లను వాడుకున్నాడని, తెల్లవారిసరికి గేదెలు అనుమానాస్పదంగా మృతి చెందాయని భాస్కర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చనిపోయిన గేదెల విలువ దాదాపు 2లక్షలు ఉంటుందని,శనివారం భాస్కర్ గౌడ్ 4గేదెలు అనుమానాస్పదంగా మృతి చెందడం పై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ఈనెల చివరి వరకు జిల్లా మొత్తం (30) పోలీస్ యాక్ట్



**పాలమూరు సూర్య న్యూస్:** శాంతి భద్రత దృష్ట్యా మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నవంబర్ నెల మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ డి. జానకి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ప్రకటనలో సూచించారు. శాంతి భద్రతలకు, ప్రజాధనానికి నష్టం కలిగించే చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టకూడదని హెచ్చరించారు. అనుమతి లేకుండా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ప్రకటనలో హెచ్చరించారు.

## ఇంటి స్థలంను ఆక్రమించిన వారిపై కేసు నమోదు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఇంటి స్థలం ఆక్రమించిన వారిపై కేసు నమోదు అయింది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కారుకొండ గ్రామానికి చెందిన గంగేరు సాయమ్మ(60)అనే మహిళ యొక్క ఇంటి స్థలాన్ని ఇదే గ్రామానికి చెందిన దయాది గంగేరు కుర్మయ్య అనే వ్యక్తి ఆక్రమించుకోవడం జరిగిందని.సాయమ్మ,ఆమె కూతురు రాములమ్మలు ఎందుకు మా ఇంటిస్థలాన్ని ఆక్రమించావని అడగగా,అందుకు కుర్మయ్య,అతని భార్య శివమ్మ,తల్లి చంద్రమ్మ,చిన్న బాలయ్యలు నానా బూతులు తిడుతూ సాయమ్మ రాములమ్మ లపై దాడి చేశారంటూ శనివారం సాయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన పోమాలలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన గుట్టమీది సుజాత(28)అనే మహిళపైన ఇదే గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్ అనే వ్యక్తి గతంలో అసభ్యంగా ప్రవర్తించినందుకు గాను సుజాత అతనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.కాగా గతనెల 29వ,తేదీన రమేష్ ఒంటరిగా ఉన్న సుజాత ఇంటికి వెళ్లి నువ్వు పెట్టిన కేసును విరమించుకోవాలని లేదంటే నిన్ను చంపేస్తానని బెదిరించాడు.దీంతో సుజాత గట్టిగా కేకలు వేయగా భర్త శ్రీశైలం రావడంతో రమేష్ పారిపోయాడు.తిరిగి గత నెల 30వ,తేదీన రమేష్,అతని అత్తమామలు సుజాత ఇంటికెళ్లి ఇంతకుముందు ఉన్న కేసు రాజీ పడాలంటూ సుజాతపై దాడి చేశారు. శనివారం సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## నవంబర్ 15 న ప్రత్యేక లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి - జిల్లా జడ్జి కళ్యాణ్ చక్రవర్తి



**పాలమూరు సూర్య న్యూస్:** నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జిల్లా కోర్టు ఇంచార్జి న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శనివారం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో సివిల్ కేసులు, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లైములు, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీ పడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో స్నేహపూర్త వాతావరణం లో పరస్పర ఒప్పందం ద్వారా కేసులు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. న్యాయమూర్తులు లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు సమక్షంలో లోకాదాలతో నిర్వహించబడు తుందన్నారు. కక్షిదారులు అధిక సంఖ్యలో పాల్గొని కేసులు పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

## మారుతి కుటుంబానికి న్యాయం చేయాలి : ముదిరాజ్ సంఘం డిమాండ్




**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మారుతి తండ్రి భక్తుల సవరప్ప మృతిపై సమగ్ర విచారణ జరిపి ఆకుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్,పట్టణ అధ్యకుడు మిర్చి వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మెన్ కోణంగేరి హనుమంతు,మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్,గోపాల్ అధికారులకు డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చాలా రోజులు నుండి మేము గమనిస్తూనే ఉన్నామనీ. ఈ విషయం లో పోలీసులు తమ విధులు సక్రమంగా నిర్వహిస్తా రని ఓపిక తొ ఉన్నామని అన్నారు.భక్తుల సవరప్ప ను కిడ్నాప్ చేసి ఉద్దేశపూర్వకంగా శాస్త్ర చికిత్స పేరుతో ప్రమాదం జరిపి వారి మరణానికి కారకులైనారు. ఇప్పటి వరకు సవరప్ప మరణం పై ఉన్న సందేహాల విషయం లో మహిళ కమిషన్ ఆదేశాల మేరకు చెపట్టిన విచారణలో తేలిన విషయాలు చూసి ఖంగు తిన్నామనీ తెలిపారు.నాటి దొరల పాలనలో పోలీసులు , పోలిస్ వ్యవస్థ ఏ విధంగా నడుచుకు న్నారొ అర్థం అవుతుందన్నారు..నాటి పోలీస్ అధికారి బి.మారుతి , వారి కుటుంబ సభ్యుల పిర్యాదు లపై విచారణ చేయలేదు.చర్యలు చేపట్టలేదనీ, . విచారణ చేయకుండా కుండా తమ విధులు నిర్లక్ష్యం వహించి మొదటి తప్పు చేశారన్నారు. విచారణ చేయకుండా జరిగిన నిజాన్ని దాచి తప్పుడు సమాచారంతో అసంపూర్తి సమాచారం తో చార్జి షీట్ వేసి పోలీసులు రెండవ తప్పు చేశారన్నారు.తమ తప్పులు బయటకు రాకుండా కప్పి పుచ్చుకొవడానికి జరిగిన సంఘటన దాచి తప్పుడు సమాచారం తో.. కిడ్నాప్ చేసినట్టు కాని, ఉద్దేశపూర్వ కంగా ప్రమాదం గురి చేసి నట్టు కాని శాస్త్ర చికిత్స ప్రమాదం కారణం చేత కీ.శే.భక్తుల సవరప్ప తేది 12-2-2021 శుక్రవారం చనిపోతే, తేది : ఆదివారం 14-2-2021 నారాయణపేట కు శవాన్ని తెవడం.బౌన్సర్ల అండతొ , పోలీస్ సహకారంతో హడవి డిగా తక్కువ సమయంలో అంత్యక్రియలు జరపడం, శవానికి పోస్ట్ మార్టం జరిగితే దాచి పెట్టి ఉంచడం , క్యాన్సర్ లేకుంటే క్యాన్సర్ ఉందని ప్రచారం చేయడం, గుండె పోటు తో చనిపోయారు అని అబద్దం ప్రచారం చేయడంవిడ్డూరంగా ఉందని అన్నారు.,ఆసుపత్రి లో అన్ ఫిట్ వయో వృద్ధునికి అవసరం లేకున్నా బలవంతంగా చికిత్స చేయడం, భారతీయ వైద్య చట్టం నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి వైద్యులు శాస్త్ర చికిత్స చేయడం జరిగితే దాచడం , కిడ్నాప్ లో పాల్గొన్నవారి పేర్లు, కిడ్నాప్ కు సహకరించిన వారి పేర్లు నమోదు చేయకుండా అసంపూర్తి, తప్పుడు సమాచారంతో చార్జ్ షీటు వేశారనీ తెలిపారు..ఆ రోజు ఎవ్వరు ఒత్తిడి వల్ల నొ , ఏ ప్రలొబాలకు లోంగి తమ విధుల పై నాటి పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఆ రోజు పోలీస్ అధికారులు చట్టం ప్రకారం నియమ నిబంధనల ప్రకారం విదులు నిర్వహించి ఉంటే భక్తుల సవరప్ప కిడ్నాప్ నుండి, ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి నుండి ప్రాణాలతో బయటపడి ఉండే వారనీ అన్నారు. కానీసం తెచ్చిన శవానికి పంచనామా , విచారణ చేయకపోవ దం ,పొలిసులు చెపట్టిన రి ఇన్వెస్టిగేషన్ లొ బయట పడిందనీ అన్నారు. పోలీస్ అధికారులు నాడు చేసిన తప్పులను మళ్ళీ జరిగితే ఉపేక్షించేది లేదనీ స్పష్టం చేశారు.ముదిరాజ్ కుటుంబ సభ్యులకు ఎవరికైనా ఏ ప్రభుత్వ శాఖలో అయిన ఏ ప్రభుత్వ కార్యాలయం లొ అయిన ఏ అధికారులు నైనా మన హక్కులను అడ్డుపడితే చట్ట ప్రకారం మన హక్కులను మనం వినియోగించు కుందామనీ అన్నారు. ముదిరాజ్ సోదరులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరికైన ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొనిరావాలని సూచించారు. ముదిరాజ్ పెద్దల మందరం కలిసి పరిష్కారం కోసం కృషి చేస్తాన్నారు. గతంలో మాదిరి దొరల ప్రభుత్వం లో జరిగినట్టు కాకుండా మన నారాయణపేట జిల్లా వాసి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉంది.కీ.శే. భక్తుల సవరప్ప మరణం పై విచారణ క్షుణంగా పూర్తి చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే డి జి పి వరకు సమస్యను తీసుకెళతామని స్పష్టం చేశారు.

## పోలీసులు క్రమశిక్షణ, సమయ పాలన కలిగి ఉండాలి : ఆర్ ఐ నరసింహ



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** పోలీసులు క్రమశిక్షణ,సమయ పాలన పాటించాలని నారాయణపేట పోలీస్ ఆర్ ఐ.నరసింహ అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ మైదానంలో అర్మడు రిజర్వ్ పోలీసులు, మక్తల్ సర్కిల్ స్టాఫ్, హెూమ్ గార్డ్ లకు వీక్లీ పరేడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోలీస్ పరేడ్ నరసింహ ఆధ్వర్యంలో సిబ్బంది చేసిన పరేడ్ ను, ఫుట్ డ్రిల్ ప్రదర్శనను పరిశీలించి. పరేడ్ పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరి యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సిబంది టర్నౌట్ ను తనిఖీ చేయడం జరిగింది. అలాగే పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ.వీక్లీ పరేడ్ నిర్వహించడం వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని ప్రతి రోజు తాను నిర్వహించే విధుల గురించి తెలుసుకోవడం జరుగుతుంది అని పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల యొక్క ధన,మాన, ప్రాణాల రక్షణ కొరకు, శాంతి భద్రతలు పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని, విధులు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉంటు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. పరాడ్ నిర్వహించడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని ప్రతిరోజు తాను నిర్వహించే విధుల గురించి తెలుసుకోవడం జరుగుతుందని ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయాలని, ప్రతి ఒక్కరూ ఫిట్నెస్ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు రెగ్యులర్గా హెల్త్ చెకప్ చేయించుకోవాలన్నారు వ్యాయామాన్ని నిత్యజీవితంలోనూ భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ వీక్లీ పరేడ్ కార్యక్రమంలో మక్తల్ పోలీసు అధికారులు, సిబ్బంది సి ఐ రామ్ లాల్,ఎస్సీ6లు నవీద్, అశోక్ బాబు, రమేష్, శివ శంకర్, రేవతి, మద్దయ్య, శ్వేత, శిరీష, ఆర్మడు పోలీస్ సిబ్బంది, హెూమ్ గార్డ్స్ మొదలవారు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరుకి ఉద్యోగ విరమణ తప్పనిసరి...

**- ప్రభుత్వ ఉపాధ్యాయుడి పదవి విరమణ,కంటతడి పెట్టిన విద్యార్థులు**
**- ఘనంగా గోపన్ పల్లి**
**- హైస్కూల్ టీచర్ బాలయ్య పదవి విరమణ కార్యక్రమం**



**దేవరకద్ర, సూర్య న్యూస్ :** ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పకుండా ఉంటుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హాక్ అన్నారు. దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామలో జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయునిగా బాలయ్య గత కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నారు. 31న ఉద్యోగ విరమణ పొందుతున్నారు.ఈ సందర్భంగా శనివారం రోజు స్కూల్ ఆవరణలో ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హాక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బాలయ్య ను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన బాలయ్య సార్ ఉద్యోగ విరమణ పొందడం పట్ల బాధపడుతూ విద్యార్థులు కంటతడి పెట్టారు.అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న బాలయ్య మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించినందుకు గర్వంగా ఉందన్నారు.ఉద్యోగ విరమణ సందర్భంగా విద్యార్థులు,తోటి ఉపాధ్యాయులకు దూరం కావడం బాధాకరమైన విషయం అయినప్పటికీ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,అభిమానులు, బంధువులు మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవ వారోత్సవం



**పాలమూరు సూర్య న్యూస్:** ఏఐటియూసి 106వ వ్యవస్థాపక దినోత్సవ వారోత్సవాలను శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ ఆ సంఘం పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చారని, ఫలితంగా కార్మిక వర్గం సర్వం హక్కులు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం స్థానంలో 12 గంటలు పని విధానం పెంచే విదంగా చట్టంలో పొందుపరచడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కార్మికుల పై పని భారం పెంచే విధంగా, 10 గంటలకు పని స్థాయిని పెంచుతూ జీవో 208 తీసుకురావడం అత్యంత బాధాకరమని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాల అనుసరించే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ డి.రాము, కొ కన్వీనర్ మహేష్, ఏఐటియుసి మెడికల్, ఆర్టిసి కార్గో, బీడీ సంఘం, ఆటో యూనియన్ రంగాల నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు



**దేవరకద్ర, సూర్య న్యూస్ :** సీఎం సహాయనిది, పేదలకు పెన్నిదని జిల్లా ప్రధాన కార్యదర్శి వై కిషన్ రావు అన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం కౌకుంట్ల మండలానికి చెందిన వై భాగ్యమ్మ, బాలరాజ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును వారి కుటుంబ సభ్యులకు జిల్లా ప్రధాన కార్యదర్శి వై కిషన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబిసి అధ్యక్షులు ఆంజనేయులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, మైనార్టీ టౌన్ అధ్యక్షులు నజీర్, కరెంటు నరసింహ, గాండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలుకు పరిమిత ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలి: పిఏసిఎస్ సంఘం.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రం నందు తాసిల్దార్ కార్యాలయంలో వరి ధాన్యాన్నీ కొనుగోలు చేసేందుకు పరిమితమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంగం తరపున ఎమ్మార్వో రాజుకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు మాట్లాడుతూ సింగల్ విండో పరిధిలో రైతుల నుండి వరి ధాన్యాన్ని 14 సంవత్సరాల నుండి మా సంఘం తరపున కొనుగోలు చేస్తున్నామని ఈ సంవత్సరం వరి కొనుగోలు చేయుటకు భవిష్యత్తులో రైతులు ఇబ్బందులు పడకుండా శాశ్వతమైన ప్రభుత్వ స్థలాన్ని 10 ఎకరముల వరకు కేటాయించాలని ఆయన అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు ఇబ్బందులు లేకుండా పరిమితమైన స్థలమును కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు, సి ఇ ఓ శివకుమార్, శ్రీహరి రాజు, ఆనందు రెడ్డి, డి శ్రీను, మద్దిలేటి తదితరులు పాల్గొనడం జరిగింది.

# వనపర్తిలో ట్రాఫిక్ నియమాలు పాటించాలి

## - వనపర్తి ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర వెల్లడి





**వనపర్తి సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రంలో రోజురోజుకు విస్తరిస్తున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో పాటు డీఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, పట్టణ టౌన్ ఎస్ఐ హరిప్రసాద్ ల సూచనల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర తన సిబ్బందితో ఉదయం సాయంత్రం వేళలో డ్రంక్ అండ్ డ్రైవ్, కేసులతోపాటు త్రిబుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, తనిఖీలు చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ నేరస్థులకు కఠిన శిక్షణతో పాటు సామాజిక సేవ చేయాలని ఆదేశాల మేరకు తాగుబోతులకు పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ పోలీసులు చేస్తున్న డ్యూటీ 24 గంటలు చేయక తప్పని పరిస్థితి నెలకొన్నది. దీంతో తాగుబోతులు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలు నడుపుతున్న ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులు, కార్లు, పట్టు పడక తప్పని పరిస్థితి నెలకొన్నది. ఏది ఏమైనా పటికి శిక్షలు కఠినంగా ఉన్నప్పటికీ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ నిందితులు వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, పొట్టి శ్రీరాములు చౌరస్తా, గాంధీ చౌరస్తా, స్వామి వివేకానంద చౌరస్తా, కొత్త బస్టాండ్ ప్రాంతంలో, తాగుబోతులకు శిక్షతోపాటు చేసిన తప్పుకు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా భవిష్యత్తులో ఇలాంటి తప్పులు చేయకుండా ఇతరులకు పట్టుబడ్డ నేరస్తులతో అవగాహన కల్పిస్తున్నారు.దీనివల్ల అందరిలో భయం పుట్టుకొచ్చింది.గతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్ష పడితే జరిమానాలు జైలు శిక్షలు విధించిన రోజులు అందరికి తెలుసు కానీ ఇప్పుడు మారుతున్న కాలంలో కఠిన శిక్షలతోపాటు సామాజిక సేవ చేస్తూ అందరికీ అవగాహన కల్పిస్తూ భవిష్యత్తులో ఇలాంటి తప్పు చెయ్యమని మీరు కూడా చేయవద్దని చెప్పడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడిస్తున్నారు. కాలం మారిన సమాజం మారిన ఇప్పటికీ ప్రజల్లో మార్పు రాలేదని అందుకే ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వనపర్తి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర పేర్కొన్నారు. ఇప్పటికైనా లైసెన్సు లేకుండా వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు తమ తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలు తో పాటు ఇతర వాహనాలు నడపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం లేకపోవడం అవగాహన లేకపోవడం వల్లనే విచ్చలవిడిగా చిన్న పిల్లలు లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతున్నారని అందులో మరి మద్యమం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి చేస్తున్నారని ట్రాఫిక్ ఎస్ఐ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ ట్రాఫిక్ విషయంలో ఎంతో కృషి చేస్తూ ప్రతినిత్యం ప్రధాన రహదారులపై ట్రాఫిక్ పోలీసులను నియమించిన కూడా ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించకుండా విచ్చలవిడిగా విరంగం చేస్తున్నారని పట్టుబడ్డ నేరస్తులు పోలీసులపై తిరుగుబాటు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మార్పు తెచ్చుకొని వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేసిన విషయం గమనించి తమ తమ వాహనాలను వేగం నుంచి ప్రయాణించకుండా ముఖ్యంగా మద్యమం సేవించి వాహనం నడపకుండా త్రిబుల్ రైడింగ్ వంటి చట్టపరమైన వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నియంత్రణ కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రోజు రోజుకు ట్రాఫిక్ విషయంలో కఠినమైన చట్టాలు శిక్షలు ఉన్న సంగతి ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. ఎంతటి వారైనా మొదలుపెట్టే ప్రసక్తి లేదని ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర హెచ్చరించారు.

# కులాంతర వివాహం చేసుకున్న వారికి రక్షణ చట్టం తేవాలి

## - కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. కురుమయ్య



**పాలమూరు సూర్య న్యూస్:** కులాంతర వివాహం చేసుకున్న వారికి రక్షణ చట్టం తీసుకురావాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. కురుమయ్య అన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో శనివారం జరిగిన ఆ సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ లేక ఎంతోమంది హత్యలు, ఆత్మహత్యల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికిస్తున్న ఆర్థిక సహాయాన్ని రెండు లక్షల 50 వేల నుంచి 5 లక్షల పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్లతో ఈ నెల 9న హైదరాబాదులో కుల, మతాంతర వివా హితుల జాతీయ సమ్మేళనం జరుగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారిని దారుణంగా చంపేస్తున్నారని, దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్లు చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్లో జరిగే జాతీయ సమ్మేళనానికి కులాంతర వివాహాలు చేసుకున్న వారందరూ హాజరు కావాలని కోరారు.అదేవిధంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెర్చార్జిల ప్రకారం హాస్టల్లో మెనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు మెనూ అమలు చేయకుండా డిపిసి రేట్ల ప్రకారం మెనూ సవరించి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మెనూ గురుకులాల్లో సాధ్యమైనప్పుడు, సంక్షేమ హాస్టల్లో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు.కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, పోరాట ఫలితంగా మెజార్జీలు పెరిగాయని, ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులు, రుచికరమైన భోజనం చేయకుండా, నోటికాడి ముద్దని లాగేసిన నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్స్ విజిట్ చేసే అధికారులు మెనూ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు. నవంబర్ 28న పూలే వర్ధంతిని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు, డి వెంకట్ రాములు, ఆది విష్ణు, కంకర రాములు, బాలరాజ్, నాగరాజు, మనోహర్, శంకర్, ప్రసాద్, జంగయ్య పాల్గొన్నారు.

# చెంచు మహిళలు ఆర్థిక స్వలాంభన సాధించాలి

## - చెంచు స్వయం సహాయక సంఘాల బలోపేతానికి శిక్షణ

## - ఐకెపి ఏపీఎం విజయ



**లింగాల, సూర్య న్యూస్:** చెంచు గిరిజన మహిళలు మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించే విధంగా చెంచు స్వయం సహాయక సంఘాలు,చెంచు మహిళా సమాఖ్య సిబ్బంది ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐకెపి ఏపీఎం విజయ అన్నారు. శనివారం మండల కేంద్రమైన లింగాలోని చెంచు మహిళా సమాక్య భవనంలో చెంచు స్వయం సహాయక సంఘాల బలోపేతానికి తీసుకోవలసిన అంశాలపై చెంచు మహిళా చిన్న సంఘాల లీడర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగరిక జీవనానికి దూరంగా అడవుల్లో జీవనం సాగించే చెంచు మహిళలు పొదుపు సంఘాల్లో భాగస్వాములను చేసి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే విధంగా చైతన్యవంతులను చేయాలన్నారు. చెంచు మహిళలు పొదుపు సంఘాలను బలోపేతం చేసి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. చెంచు మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూత అందిస్తూ ఇస్తున్న రుణాలను సద్వినియోగపర్చుకోని తమ కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లాలని సూచించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే కొత్త వారికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం కలుగుతుందన్నారు. పొదుపు చేసుకుని తమ జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని కోరారు. సీఆర్పీ లుగా వ్యవహరించిన పద్మ, చిట్టెమ్మ లు స్వయం సహాయక సంఘాల్లో ప్రతీ నెల పొదుపులు, అప్పులు, బ్యాంకు రుణాలు, శ్రీనిధి అప్పులు తీసుకుని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా నిర్వహించుకోవాలన్న అంశాలపై మహిళా సంఘాల సభ్యులకు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల్లో కట్టుబాట్లపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్న విషయాలను చర్చించారు. గ్రామ సంఘాలలో పాలకవర్గ సభ్యులు విధులు, బాధ్యతలపై వివరించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం విజయ, సిసి రూప్ సింగ్, శ్రీనిధి మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పై వివాదం : డీఎస్పీ పర్యవేక్షణలో విచారణ




**ఉండవెల్లి సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని సెంటర్లో రోడ్డు వెడల్పు వివాదంగా మారింది. జోగులాంబ గద్వాల జిల్లా డిఎస్పి మొగులయ్య పర్యవేక్షణలో విచారణ కొనసాగించారు. ఇరువురి వాదనలు విని రోడ్డు వెడల్పు అక్రమంగా ఆక్రమించారని అభియోగం మోపడంపై సర్వేర్ రిపోర్టు ఆధారంగా నడుచు కో వాలని వారు సూచించారు. రోడ్డును వదిలి బిల్డింగు పనులు కొనసాగించాలని కన్స్ట్రక్షన్ యజమానికి తెలిపారు. లేని పక్షంలో అన్యాయం జరిగితే సహించే ది లేదని హెచ్చరించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. లేనిపక్షంలో ఇరువురు కోర్టుకు వెళ్ళొచ్చని కోర్టు ఆధారంగా నడుచుకోవాలని వారు తెలిపారు. లేనియెడల అన్యాలకు గురైతే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రభాకర్ మండల అభివృద్ధి అధికారి తిరుపతయ్య సీఐ రవీందర్ ఎస్సై శేఖర్ స్థానిక అధికారులు ఇరు వర్గాల స్థానికులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని బాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తిప్రాస్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కుమారుడు నర్సింహా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు, మత్య శాఖ, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకొని చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో తిప్రాస్‌పల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సత్యనారాయణ, సుదర్శన్, వెంకటేష్, భాస్కర్, భాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అందించిన విద్యాసామగ్రితో ఆనందం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్లు అందజేత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట మండలంలోని పాలిగ్రామాల ఇందిరమ్మ లబ్ధిదారులకు శనివారం మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి ప్రొసీడింగ్లను అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన 75 మంది లబ్ధిదా రులకు ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు ఇప్పటికేరాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవే శాలు కూడా జరుగుతున్నాయని అన్నారు, కాబట్టి లబ్ధిదారులు తప్పకుండా ప్రభుత్వం చెప్పినట్టుగా ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు, కోటకొండ బండ కొండ సింగారం, జిలాల్పూర్, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ అందజేశారు, హౌసింగ్ డిఈ హరికృష్ణ, ఎంపీడీవో సుదర్శన్, ఏఈస్వాతి, కొండ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శిలు, చాణిక్యరెడ్డి, శ్రీను, రమేష్, శ్రీనివాస్, శివ, కోటకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభంజన్ రావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సి.సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండ్ల




**మల్దకల్ సూర్యన్యూస్:** మద్దెల బండ గ్రామంలో మట్టి రోడ్లతో ప్రజలు నరకయాతన పడేవారు. సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు పుష్కలంగా నిధులను మంజూరు చేస్తున్నది. దీంతో గ్రామాల్లోని మట్టిరోడ్లు అన్నిసిసిగా మారుతున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మద్దెల బండ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరుకాగా... పనులు చేపడుతున్నారు. వానకాలంలో రోడ్డుపై నడవాలంటేనే ప్రజలు భయపడేవారు. వాహనదారులు బైకులు, సైకిళ్లు నడపలేని పరిస్థితి ఉండేది. మాజీ మండల వైస్ ఎంపీపీ వీరన్న, గ్రామ నాయకులు నారాయణ ఈ రోడ్డు గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సహకారంతో మద్దెల బండ గ్రామంలో శనివారం ఊరి చివర నుంచి ఆరగిద్ద వరకు 925 మీటర్ల దూరం నిధులు 60 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదులుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ: సి సి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తనదృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ముందుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మాజీ సర్పంచ్ కొత్తింటి జయమ్మ, నారాయణ శాలువా కప్పి పుష్పగుచ్ఛం, నోటు పుస్తకాలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పట్టేల్ ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకట రాములు, సింగల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, సీతారాంరెడ్డి, విక్రం సింహారెడ్డి, వెంకటన్న, నారాయణ, రాముడు, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహులు, ఆంజనేయులు, నరేందర్, మధు, తిమ్మరాజు, ప్రభాకర్, ప్రవీణ్, తిమ్మప్ప, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్‌లో ఘనంగా మంత్రి శ్రీహరి జన్మదిన వేడుకలు

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు, మత్స్యశాఖ, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం ఊట్కూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీరామ్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్‌కట్ చేసి పరస్పరం తినిపించుకుంటూ మంత్రి శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. విద్యార్థులలో విద్యా ప్రోత్సాహం కలిగించే ఉద్దేశ్యంతో నోట్‌బుక్స్ పంపిణీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సూర్య ప్రకాష్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరం మహేష్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కొక్కు లింగం, అలాగే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, భీమకవి, వెంకటేష్, నగేష్ గౌడ్, శంకర్, దత్తు, రవి, అశోక్, అంజప్ప, చందు, లక్ష్మణ్, సమృద్ధి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, మంత్రి వాకిటి శ్రీహరి ప్రజల సేవలో నిత్యం అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో పశుసంవర్ధక మరియు యువజన రంగాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఆయనకు దీర్ఘాయుష్షు, మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.



## కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించండి : విండో చైర్మెన్నర్సింహారెడ్డి



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** వరికొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి రైతులు లబ్దిపొందాలని నారాయణపేట సింగిల్ విండో చైర్మెన్ డాక్టర్ కే.నరసింహారెడ్డి అన్నారు. నారాయణపేట విండో ఆధ్వర్యంలో పి పి సి సింగారం వరికొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం నిర్వహించిన కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులు వారి యొక్క ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2389/- సాధారణ రకం 2369/- సన్నరకం వడ్లకు క్వింటలకు 500/- రూపాయలు బోనస్ ఉన్నందున రైతులు అందరూ సంఘాలకే విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాంపురం శివారెడ్డి గారు,ఆర్టీఏ సభ్యుడు పి రాజేష్ , మనిటరింగ్ అధికారి అనురాధ, సంఘం డైరెక్టర్లు మల్లేష్, రాంచంధర్, సుశీలమ్మ, కొలకుందే నర్సిములు, పద్మమ్మ, శేషి వెంకటయ్య, అడివప్ప, సిబ్బంది మరియు రైతులు నాయకులు అందరూ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757